నేటి దినపత్రిక
# సూర్య
కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 27 అక్టోబర్ 2023 పేజీలు 8

### ఫస్ట్ లెవల్ చెకింగ్
## నవంబర్ 10లోపు పూర్తి చేయండి

- కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన


విజిటర్స్ రిజిష్టర్‌లో సంతకం చేస్తున్న జిల్లా కలెక్టర్

**కర్నూలు,మేజర్‌న్యూస్‌ప్రతినిధి:**

కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవల్ చెకింగ్ ప్రక్రియను నవంబర్ 10వతేదీలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఈవీఎం గోడౌన్‌లో జరుగుతున్న ఎలక్ట్రానిక్ యంత్రాల చెకింగ్‌ను గురువారం కలెక్టర్ పరిశీలించారు. పార్లమెంట్, అసెంబ్లీ, నియోజకవర్గాలకు సంబంధించి ఈవీఎంలను విడివిడిగా భద్రపరచానలి కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం విజిటర్స్ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవీఎం నోడల్ అధికారి నాగరాజునాయుడు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి పాల్గొన్నారు.

### అవినీతి నిరోధక శాఖకు చిక్కిన
## అవినీతి తిమింగలం

- ఎసిబికి చిక్కిన జూనియర్ అసిస్టెంట్-డిఆర్ డ్రైవర్
- జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి తనిఖీలు
- డబ్బులు తీసుకుంటూ పట్టుబడిన సహాయకుడు డ్రైవర్
- లంచం అడిగితే టోల్ ఫ్రీకి ఫిర్యాదు చేయాలన్న డీఎస్పీ


జూనియర్ అసిస్టెంట్ కిరణ్‌కుమార్‌రెడ్డి

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :**

నంద్యాల జిల్లా సబ్ రిజిస్టార్ కార్యాలయంలో అవినీతి నిరోధకశాఖకు అవినీతి తిమింగలం చిక్కింది. ఒక రైతు చుక్కల భూమి నుంచి తీసి వేసేందుకు డిఆర్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ కిరణ్‌కుమార్‌రెడ్డి రూ. 30 వేలు డిమాండ్ చేశారు. అంత నగదు ఇచ్చుకోలేని రైతు చిన్నప్ప రూ. 20 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. రూ. 5 వేలు డిఆర్ చెన్నకేశవరెడ్డి కారు డ్రైవర్ ప్రకాశ్‌రెడ్డి ద్వారా రైతు నుంచి తీసుకుంటుండగా అవినీతి నిరోధకశాఖ అధికారులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే...

మిగతా 2లో


ఏసీబీ అధికారులకు పట్టుబడిన దృశ్యం

### రమణీయం మాళమల్లేశ్వరస్వామి
## రథోత్సవం

**హొళగుంద, మేజర్‌న్యూస్ :**

దేవరగట్టు ఉత్సవాల్లో భాగంగా గురవారం సాయంత్రం మాళమల్లేశ్వరస్వామి రథోత్సవం రమణీయంగా జరిగింది. నెరణికి గ్రామ పురోహితులు గణపతి పూజా, స్వామి వారికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, బండారు అర్చన, సాయంత్రం రథ సంస్కారం, రథాంగ హోమం కార్యక్రమాలు విశేషంగా నిర్వహించారు. బిళేహాళు, నిట్రవట్టి చుట్టు పక్కన గ్రామాలకు చెందిన భక్తులు మేళతాళాలతో వచ్చి రథానికి పూలమాలలు ధరించారు. గొరవయ్యలు రథోత్సవం సందర్భంగా నృతాలు చేశారు. అశేష భక్తజనం మధ్య స్వామి వారి రథాన్ని ఎదురు బసవన్న గుడి వరకు లాగారు. రథోత్సవ కార్యక్రమంలో ఆలూరు సిఐ వెంకటేశ్వరులు, ఎస్ఐ శ్రీనివాసులు పోలీసు బందోబస్తును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మిగతా 2లో

- హాజరైన భక్తజనం


రథోత్సవంలో పోలీసుల బందోబస్తు నిర్వహిస్తున్న దృశ్యం


దేవరగట్టులో రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

### ప్రజాస్వామ్యానికి జగన్ పాలన
## ఉరితాడులాంటిది

- ఉరితాళ్లతో టీడీపీ శ్రేణుల నిరసన


నిరసన తెలుపుతున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:**

ప్రజాస్వామ్యానికి జగన్ పాలన ఉరితాడులా మారిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం కర్నూలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి టీజీ భరత్, నగర అధ్యక్షుడు నాగరాజుయాదవ్ ఆధ్వర్యంలో జిల్లా టీడీపీ కార్యాలయం ఎదుట టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఉరివేసుకుంటూ నిరసన

మిగతా 2లో

### నాయకల్లులో
## మళ్లీ గుప్త నిధుల తవ్వకాలు



- గ్రామస్తులు సంఘటన స్థలానికి వచ్చేలోపే ముఠా సభ్యులు పరారీ
- గుప్త నిధుల ముఠా ఆట కట్టించడంలో పోలీసు యంత్రాంగం విఫలం

**కల్లూరు, మేజర్‌న్యూస్ :**

కల్లూరు మండలం నాయకల్లు గ్రామ శివారులో కాశమ్మ గుడి వద్ద గుప్తనిధుల ముఠా సభ్యులు మళ్లీ తవ్వకాలు చేపట్టారు. ముఠా సభ్యులు బుధవారం రాత్రి నిధుల కోసం తవ్విన గోతుల్లో పెద్ద పెద్ద బండ రాళ్లు పడటంతో వాటిని బ్లాస్టింగ్ చేశారు. బ్లాస్టింగ్ శబ్దాలు విన్న గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రజలు వస్తున్న అలికిడి తెలుసుకొన్న ముఠా సభ్యులు అక్కడి నుంచి పరారయ్యారు. ఈ అంశంపై గ్రామస్తులు

మిగతా 2లో

సూర్య

శుక్రవారం | 27 అక్టోబర్ 2023

# రమణీయం మాళమల్లేశ్వరస్వామి రథోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

**దేవరగట్టులో నేడు గొరవయ్యల నృత్యాలు**



గొరవయ్యల నృత్యాలు దృశ్యం

దేవరగట్టు ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గొరవయ్యల నృత్యాల కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరుగుతాయి. వందల సంఖ్యల గొరవయ్యలు గట్టు కింద భాగంలో ఉన్న సింహాసన కట్ట వద్దకు చేరుకుని భక్తులను అలరించే విధంగా నృత్యాలు చేస్తారు. గొరవయ్య ఇనుప గొలుసును త్రెంచే కార్యక్రమం, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కంకణ విసర్జన కార్యక్రమాలు విశేషంగా జరుగుతాయి.

ప్రజాస్వామ్యానికి జగన్ పాలన

# ఉరితాడు లాంటిది

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో సామాన్యులు బతికే పరిస్థితి లేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలకు రెక్కలొచ్చాయన్నారు. ఎటువంటి మచ్చ లేని నాయకుడు చంద్రబాబునాయుడు అన్నారు. అలాంటి నాయకుడిపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నంద్యాల నాగేంద్ర, పోతురాజు రవికుమార్, తిరుపాల్‌బాబు, సోమిశెట్టి నవీన్, నందిమధు, మహేష్‌గౌడ్, ఎల్లప్ప, అబ్బాస్, సత్రం రామక్రిష్ణుడు, హనుమంతరావుచౌదరి, గున్నామార్క్, చిన్నమ్మి, సుంకన్న, రవిచంద్రశర్మ, రమీజ్, పాల్‌రాజ్, తమ్మోజీ, అఖిల్, ప్రభాకర్, రమణ, ఇలియాజ్, రామాంజనేయులు, రామక్రిష్ణ పాల్గొన్నారు.

# వలసలు వెళ్లొద్దు... ఉపాధి పనులు కల్పిస్తాం

## – డ్వామా పీడీ అమరనాథ్‌రెడ్డి



ప్రజలతో మాట్లాడుతున్న డ్వామా పీడీ అమరనాథ్‌రెడ్డి

**కౌతాళం, మేజర్‌న్యూస్ :** కరువు పరిస్థితులు నెలకొన్నాయని ఎవరూ పట్టణాలకు వలసలు వెళ్లొద్దని, స్థానికంగానే ఉపాధి పనులను కల్పిస్తామని డ్వామా పీడీ అమరనాథ్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం మండలకేంద్రమైన కౌతాళంలోని గ్రామ పంచాయతీలో రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద గ్రామ ప్రజలతో వలసల నివారణపై ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేశారు. పనులు కావాలని అడిగిన ప్రతి కూలీకి ఉపాధి పనులు కల్పిస్తామన్నారు. గిట్టుబాటు వేతనం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎవరై అధైర్యపడవద్దని చెప్పారు. ఉపాధి హామీ సిబ్బంది అందుబాటులో ఉంటారని, పనులను చూపిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాల్‌దినకర్, ఏపీడీ లోకేశ్వర్, ఎంపీడీఓ సుబ్బరాజు, అదనపు కార్యక్రమ అధికారి జుబేర్‌అహ్మద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహ్మద్‌రఫీ, టెక్నికల్ అసిస్టెంట్‌స, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# సనాతన ధర్మం చాలా గొప్పది



**కౌతాళం, మేజర్‌న్యూస్ :** డా.కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ నాగపూర్‌లో ఆర్ఎస్ఎస్‌ని ఐదుగురు పిల్లలతో స్థాపించి నేటికి కొన్ని లక్షల సంఖ్యలో సనాతన ధర్మం కోసం స్వయం సేవకులు నిరంతరం భారత దేశంలో సేవలు అందిస్తున్నారు. నేటికీ 98 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కౌతాళం వడ్డెర వీధి తాయమ్మఅవ్వ గుడి దగ్గర భరతమాతకి పూజ చేసి ఆర్ఎస్ఎస్ గురించి, సనాతన హిందూ సంస్క ృతి గురించి చర్చించారు. సనాతన ధర్మం చాలా గొప్పదని చెప్పారు. ఈ కార్యక్రమంలో నవీన్, పరశురామ్, ఉలిగప్ప, బి.రామంజిని, రవి, సూరి, శీను తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అర్హులైన రైతులు

# రాయితీలను సద్వినియోగం చేసుకోండి

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పథకాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని అర్హులైన రైతులందరు రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు ఉద్యాన అధికారిణి చందన వెలుగోడు మండల ప్రజలకు పత్రికా ముఖంగా తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మామిడి 13,300, జామ 29,331, చీని 16,004, దానిమ్మ 26672లు, డ్రాగన్ ఫ్రూట్ 30,000, నేరేడు 16,000, చింత 7,339, ఈ పంటలకు ఏరియా ఎస్ శాంటన్ పథకం ద్వారా సబ్సిడీలను అందిస్తామని అలాగే పూల తోటల పెంపకంకు బంతి, చామంతి, గులాబి, మల్లె, లిల్లీ వంటి తోటలకు 16,000లను సబ్సిడి అందిస్తున్నామని వ్యక్తిగత ఫార్మ్ ఫాండ్‌లకు 75,000లు మరియు సామూహిక ఫార్మ్ ఫాండ్‌లకు 20 లక్షల రూపాయల వరకు సబ్సిడి ఉందని తెలిపారు. ప్లాస్టిక్ మల్టింగ్ ద్వారా 16వేల రూపాయలు పండ్ల తోటల రైతులకు పాక్ హౌస్‌లను రూ.2లక్షలు సబ్సిడి అందిస్తున్నామని అలాగే ఉల్లి గోదాములు, ఉల్లి విత్తనాలు, యంత్రాలు, మినీ ట్రాక్టర్లు, తైవాన్ స్ప్రేయర్లు మొదలగు వాటిపై సబ్సిడి ఉన్నాయని వీటికొరకు ఉద్యాన అధికారిణి మరియు సంబంధిత రైతు భరోసా కేంద్రాలను రైతులు సంప్రదించాలని ఆమె తెలిపారు.

అవినీతి నిరోధక శాఖకు చిక్కిన

# అవినీతి తిమింగలం

(మొదటిపేజీ తరువాయి)



డ్రైవర్ ప్రకాశ్‌రెడ్డి

రుద్రవరం మండలం చిత్రేణిపల్లె గ్రామానికి చెందిన రైతు బరిగెల చిన్నప్పకు చెందిన మూడు ఎకరాల పొలం ఆన్‌లైన్‌లో చుక్కల భూమిగా ఉండటంతో చుక్కలను తొలగించాలని స్పందనలో కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ చుక్కల భూములను తొలగించాలని ఆదేశాలను జారీ చేశారు. చుక్కల భూమిని తొలగించేందుకు డిఆర్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ కిరణ్‌కుమార్‌రెడ్డి రూ. 30 వేలు డిమాండ్ చేశాడు. అంత డబ్బులు ఇచ్చుకోలేని రైతు చిన్నప్ప రూ. 20 వేలు ఇచ్చేందుకు సుముఖత చూపారు. తన పొలం చుక్కల భూమిని తొలగించేందుకు నగదు ఇచ్చేందుకు ఇష్టం లేని చిన్నప్ప ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. గురువారం డిఎస్పీ వెంకట్రాది ఆధ్వర్యంలో సీఐలు కృష్ణయ్య, కృష్ణారెడ్డిలతో కూడిన బృందం డిఆర్ కార్యాలయం ఎదుట మాటు వేశారు. ఎదురుగా ఉన్న కూల్‌డ్రింక్ షాప్‌లో కిరణ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు డ్రైవర్ ప్రకాశ్‌రెడ్డి డబ్బు తీసుకుంటుండగా పట్టుకున్నారు. అక్కడి నుంచి డబ్బును కిరణ్‌కువార్‌రెడ్డికి ప్రకాశ్‌రెడ్డి అందజేసినట్లు డిఎస్పీ తెలిపారు. కార్యాలయంలో చిన్నప్పకు చెందిన ఫైల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు డిఎస్పీ తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు కార్యాలయాల్లో లంచం అడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 14400లకు ఫోన్ చేయాలని కోరారు. వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

# ఆరోహిని జన్మదిన వేడుకల్లో టీడీపీ నాయకులు



కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నాయకులు

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** ఆస్పరి మండల పరిధిలోని బైలు పత్తికొండ గ్రామం టీడీపీ సీనియర్ నాయకుడు కృష్ణమోహన్ మనవరాలు ఆరోహిని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం గ్రామంలోనే కురువ కృష్ణమోహన్ ఇంటివద్ద మొదటి ప్రథమ మనవరాలు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ ఎంపిపి కృష్ణయాదవ్, మాజీ మండల కన్వీనర్ తిమ్మన్న, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్లు గోవిందు, సంజన్న, మాజీ ఎంపిటీసీ మల్లికార్జునలు పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, టీడీపీ కోసం కృష్ణమోహన్ కుటుంబం గ్రామంలో పార్టీకోసం నిరంతరం పనిచేశారని,వారికి అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శేషిరెడ్డి, గోపాల్, రాజశేఖర్, సురేంద్ర, ఆంజనేయ, ప్రభాకర్, ప్రముఖ పారిశ్రామిక వేత్త మోహన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతతో కూడిన

# నిర్మాణాలు చేపట్టాలి

## – చీఫ్ ఇంజనీర్ క్రిష్ణారెడ్డి



బండి ఆత్మకూరు రికార్డులు పరిశీలించిన చీఫ్ ఇంజనీర్లు

**బండి ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నాణ్యతతో కూడిన నిర్మాణాలు చేపట్టాలని చీఫ్ ఇంజనీర్ క్రిష్ణారెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని పెద్ద దేవలాపురం గ్రామంలో వైయస్ఆర్ హెల్త్ క్లీనిక్, రైతు భరోసా కేంద్రం, డిజిటల్ లైబ్రరీల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రజల సౌకర్యార్థం నిర్మాణాలు చేపడుతుందని అందువలన ఎక్కడా కూడా రాజీ లేని విధంగా నాణ్యతతో కూడిన నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రజలకు తమ నివాస గ్రామంలోని అన్ని సౌకర్యాలతో కూడిన రైతు భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భవనాలు నిర్మించే సమయంలో నాణ్యతతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన కొలతలు ఉండేలా అధికారులు పరిశీలించాలని ఆయన తెలిపారు. అనంతరం సచివాలయంలోని రిజిష్టర్‌లను తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రాంమోహన్, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వెంకటరెడ్డి, వి.వెంకటయ్య, గ్రామ ఇంజనీరు బాబా ఫకృద్దీన్, కాంట్రాక్టర్లు మౌలాలి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాయకల్లులో మళ్లీ గుప్త నిధుల తవ్వకాలు



(మొదటిపేజీ తరువాయి)

స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి కేవలం ఒకే ఒక పోలీసు వచ్చి తవ్వకాలు నిర్వహించిన తీరును ఫోటోలు తీసుకుని వెళ్లారు.

**పోలీసు యంత్రాంగం విఫలం...**

గతంలో ఇదే ప్రాంతంలో గుప్త నిధుల తవ్వకాలు నిర్వహించిన జెసిబితోపాటు డ్రైవర్ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. జెసిబి డ్రైవర్ ఇచ్చిన సమాచారం మేరకు కొందరు అధికార పార్టీ నాయకుల పై ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు వారిపై నామ మాత్రపు కేసులు నమోదు చేశారు. కేసు నమోదు వరకే కాగితాలకు పరిమితమైన ఎలాంటి పురోగతి లేకుండా పోయింది అన్న ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ గుప్తనిధుల తవ్వకాలపై గ్రామస్తులతోపాటు మండల ప్రజలు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి పలు రకాల ఆందోళనలు చేపట్టి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఉన్నతాధికారులు కూడా గుప్తనిధుల అంశంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ముఠా సభ్యులు మళ్ళీ పెట్రేగిపోయారు.



తప్పనిసరిగా ఇక్కడ గుప్తనిధులు ఉన్నాయని గట్టిగా నిర్ణయించుకున్న ముఠా సభ్యులు ఎప్పుడు ఎలా వచ్చి నిధులను ఎత్తుకెళ్లే అవకాశం ఉందని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు. ఈ క్రమంలో గుప్త నిధుల ముఠా సభ్యులను ఎదుర్కొనే సమయంలో వారు ప్రజలను మారణ ఆయుధాలతో భయభ్రాంతులకు గురి చేసే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసు రెవెన్యూ అధికారులు సమిష్టిగా గుప్తనిధుల తవ్వకాలను అరికట్టి కాశమ్మ గుళ్లకు రక్షణ గోడలు నిర్మించాలని ప్రజా సంఘాల నాయకులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోండి




మాట్లాడుతున్న ఏపీజీబీ ఛైర్మన్

**పాములపాడు, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలనిఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ రాకేష్ కశ్యప్ ఖాతాదారులను కోరారు. గురువారం పాములపాడు మండల కేంద్రంలో అన్ని సౌకర్యాలతో బ్యాంకు భవనాన్ని రీజనల్ మేనేజర్ పిఎస్ నవీన్ కుమార్ బ్యాంకు మేనేజరు బి నాగేంద్రమ్మ సిబ్బంది, భవన యజమాని . ఖాతాదారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖాతాదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఛైర్మన్ రాకేష్ కశ్యప్, రీజినల్ మేనేజర్ నవీన్ కుమార్‌లు మాట్లాడుతూ రూ.లక్ష పంట రుణం పొందే వారికి పూర్తి వడ్డీ ఉచితమన్నారు. తక్కువ వడ్డీకి ఇచ్చే రుణాలను సకాలంలో చెల్లించాలని వారు కోరారు. అలాగే పైసా ఖర్చు లేకుండా ఇతర దేశాలలో ఉన్న బంధువుల నుంచి నగదు లావాదేవీలు చేసుకునే అవకాశం ఏపీజీ బ్యాంకుల్లో ఉందన్నారు. పాడి పశువుల పోషణకు కూడా రుణం పొందవచ్చని, డ్వాక్రా మహిళలు ఎటువంటి పూచీ లేకుండా రూ.10 లక్షల వరకు రుణాలు పొందవచ్చని తెలిపారు. డిజిటల్ పేమెంట్స్ అందుబాటులో ఉన్నాయని ప్రస్తుతం ఈ బ్యాంకులో 35 కోట్లు లావాదేవీలు ఉన్నట్లు తెలియజేశారు. ఈ అవకాశాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని వారు కోరారు. ముందుగా వారు బ్యాంకులో జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం బ్యాంకులో మేనేజరు గది, భద్రత గదులను ప్రారంభించారు. అసిస్టెంట్ మేనేజర్ ఎం వైష్ణవి, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదల ఆరోగ్యానికి భరోసా వచ్చిందని సర్పంచ్లు శివమ్మ,యామ నరసమ్మ,ఎంపీటీసి నరసింహులు తెలిపారు.గురువారం మండలంలోని పెద్దబోధనం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.తహసీల్దారు సుభద్రమ్మ,ఎంపీడీవో మహబూబ్ దౌలా ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా సచివాలయ పరధిలోని పెద్దబోధనం,చిన్నబోధనం,తిప్పనపల్లె గ్రామ ప్రజలకు అనస్థీషియా వైద్యురాలు రాజ్యలక్ష్మి,జనరల్ పిజీషియన్ శబరీష్,కంటి వైద్య సహాయకురాలు సౌజన్య,స్థానిక వైద్యాధికారులు అంజలి,శివమోహన్‌లు పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేసారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీలమ్మ,సిహెచ్ఓ రమణమ్మ,హెల్త్ఎడ్యుకేటర్ వెంకటమ్మ,సూపర్‌వైజర్లు రామలింగారెడ్డి,సీతారాముడు, పంచాయతి కార్యదర్శి సబియా, విఆర్ఓ వెంకటరామిరెడ్డి,వైసీపీ నాయకులు చిన్ననాయుడు,రమణారెడ్డి,నరసింహారెడ్డి, బాలకృష్ణారెడ్డి, నారపురెడ్డి,నరేష్ కుమార్ రెడ్డి,ఎంఎల్‌హెచ్‌పిలు, వైద్య,ఆరోగ్య, సచివాలయ సిబ్బంది,అంగన్‌వాడీ కార్యకర్తలు, వెంకటసుబ్బమ్మ, యమలక్ష్మి దేవి, మరో అంగన్వాడి కార్యకర్త వెంకట సుబ్బమ్మ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో 428 మందికి వైద్య పరీక్షలు చేసి జగనన్న ఆరోగ్య సురక్ష కిట్టుతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. 197 మంది పురుషులు 231 స్త్రీలకు వైద్య పరీక్ష నిర్వహించారు.174 ఏడు రకాల వైద్య పరీక్షలను చేయడం జరిగింది104 కంటి పరీక్షలు చేసి 24 మందికి ఉచితంగా కంటి అద్దాలను ఇవ్వడం జరిగింది.11 అంగన్వాడి విద్యార్థులకు, నలుగురి గర్భవతులకు వైద్య పరీక్షలను చేసి అలాగే 26 మంది స్కూల్ విద్యార్థులు కూడా వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. వైద్య శిబిరంకు విశేష స్పందన లభించడం విశేషం..



వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న అధికారులు,ప్రజా ప్రతినిధులు

# బాల్య వివాహాలనుఅరికట్టండి - ఎంపీడీఓ జీయన్ఎస్ రెడ్డి

**– సంపూర్ణ పోషణ పౌష్టిక ఆహారం తీసుకోండి**



చిన్నారుల వేషాధారణ దృశ్యం

**మిడుతూరు, మేజర్‌న్యూస్ :** మిడుతూరు మండల కేంద్రంలోని సచివాలయం-2 జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఐసీడీయస్ అధికారులు మరియు అంగన్‌వాడి టీచర్లు చిన్న పిల్లలకు బాల్య వివాహాలు చేయకూడదని వారి వేషాదారణలో ప్రజలకు నాటకం ద్వారా తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలలో బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత అందరికీ ఉందని ఎంపీడీఓ జీయన్ఎస్ రెడ్డి అన్నారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరుగుతున్న రాష్ట్రంలో మన రాష్ట్రంలో ఐదవ స్థానంలో ఉందని బాల్య వివాహాలు జరుగడం వల్ల బాల్యంలోనే గర్భం దాల్చడంతో ప్రసవ సమయంలో మరణాలు ఎక్కువగా ఉంటున్నాయని వివాహ వయస్సుకు 21 సంవత్సరాలు ఉండాలని లింగ వివక్షత ఉండకూడదని అన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగినట్లయితే 112 నెంబరుకు లేక పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం చేరవేయాలని అన్నారు. అనంతరం ఐసీడీయస్ అధికారులు గ్యాలరీ ఏర్పరచి గ్యాలరీలో చిరు ధాన్యాలతో కలిగే ప్రయోజనాలను అక్కడ జగనన్న సురక్ష కార్యక్రమానికి వచ్చిన అంగన్‌వాడి టీచర్లు వివరించారు. ముఖ్యంగా గర్భవతులు, బాలింతలు సంపూర్ణ పోషక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాగులు, సజ్జలు, కొర్ర లు, పెసలు, శనగలు, అలసందలు వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి వైద్యాధికారులు ఐసీడీయస్ సూపర్ వైజర్ కోటేశ్వరమ్మ, సూపర్ వైజర్లు రేణుక, వరలక్ష్మమ్మ, అంగన్‌వాడి టీచర్లు శారద, రాధమ్మ, మంగమ్మ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికే ఆదర్శం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని వైకాపా జిల్లా అధ్యక్షుడు, నగర మేయర్ బి.వై.రామయ్య పేర్కొన్నారు. గురువారం 4వవార్డు పరిధిలోని బండిమెట్టలోని కురువ వీధిలో జగనన్న ఆరోగ్య శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి అనంతరం సురక్ష క్యాంపు సేవలపై అక్కడకు వచ్చిన రోగులతో మాట్లాడారు. గతంలో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఆరోగ్యశ్రీ రూపంలో పేద ప్రజలకు వైద్యసేవలు అందించడం జరిగిందని, ప్రస్తుతం సీఎం వైఎస్.జగన్ నాయకత్వంలో ఆరోగ్య సురక్ష రూపంలో వైఎస్ కుటుంబం రాష్ట్ర ప్రజారోగ్య వ్యవస్థకు జీవం పోశారన్నారు. ప్రస్తుతం జీవనశైలి మార్పులతో అనేక దీర్ఘకాలిక వ్యాధులు పెరుగుతున్నాయని, ఇలాంటి తరుణంలో ముందుగానే వాటిని గుర్తించి సరైన వైద్యాన్ని ముఖ్యమంత్రి జగన్ అందిస్తున్నారన్నారు. ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్ అర్షియాపర్వీన్, క్యాంపు ఇన్‌చార్జి డాక్టర్ అపర్ణ, వార్డు ఇన్‌చార్జి రియాజ్‌బాబా, నాయకులు మొహిన్‌బాష, నవాజ్, సాన, మల్లేష్, చున్ను పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేయర్ బి.వై.రామయ్య

# పంట నమోదు సామాజిక జాబితా ప్రదర్శన



జాబితను ప్రదర్శిస్తున్న ఏఓ, సర్పంచ్

**డోన్, మేజర్‌న్యూస్‌:** పంట నమోదు చేసుకున్న రైతుల జాబితాను ప్రతి రైతుభరోసాల యందు ప్రదర్శించడం జరిగిందని ఏఓ ఎస్.అబ్దుల్‌షఫి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ సచివాలయం నందు సర్పంచ్ బోయ రాణి, ఏఓ అబ్దుల్‌షఫిల అధ్యక్షతన పంట నమోదు సామాజిక జాబితాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సభ నిర్వహించి రైతుల పేర్లు, సాగుచేసిన పంట, విస్తీర్ణం, విత్తిన తేది, నీటి ఆధారం వంటి వివరాలను రైతులకు చదివి వినిపించడం జరిగిందని ఏఓ పేర్కొన్నారు. అలాగే ప్రతి రైతు భరోసా కేంద్రాలలో సామాజిక తనిఖీ కొరకు ఈనెల 29వ తేది వరకు జాబితా ప్రదర్శించడం జరుగుతుందన్నారు. జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే రాతపూర్వకంగా గ్రామ వ్యవసాయ సహయకులకు అర్జి పెట్టుకొని పంట పరిశీలన తదనంతరం తప్పులను సరిచేసుకొనుటకు చివరి అవకాశముందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వెంకటరాముడు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం చేయండి

**పాములపాడు ,మేజర్ న్యూస్ :** రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని అధికారులు నాయకులు సమస్య పరిష్కారం దిశగా ముందుకు వెళ్లాలని బహుజన్ సమాజ్ పార్టీ నందికొట్కూరు నియోజకవర్గ ఇన్చార్జి స్వాములు అన్నారు రైతు ప్రయోజనాల కంటే పవర్ ప్లాంట్ పవర్ ప్లాంట్ల ద్వారా నీటిని వదిలేసి సన్నకార రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు లాకెన్సిల నుండి పవర్ ప్లాంట్ ద్వారా వేంపెంట నిప్పుల కు నీటిని కిందకు వదిలేసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పవర్ ప్లాంట్ ప్రయోజనాల కంటే రైతుల ప్రయోజనాలను దృష్టిలోఉంచుకొని రైతులను న్యాయం చేయాలని కోరారు.

# ప్రభుత్వానికి రైతుల గోడు పట్టదా..?

**టిడిపి నాయకులు సిద్ధపు చిన్నపుల్లారెడ్డి**



మాట్లాడుతున్న సిద్ధపు చిన్నపుల్లారెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** వర్షాలు లేక పంటలు సరిగ్గాపండక, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే వారి గోడు సిఎం వైయస్. జగన్‌మోహన్‌రెడ్డికి పట్టదా అని పోతుదొడ్డి టిడిపి నాయకులు సిద్ధపు చిన్నపుల్లారెడ్డి మండిపడ్డారు. గురువారం ఆయన మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ పేరు మాత్రమే వైకాపా రైతుల ప్రభుత్వమని గొప్పుకుంటుందని, రైతులు అప్పులు ఊబిలో కూరుకుపోతుంటే పట్టించుకోకపోవడం చూస్తుంటే ఇదంతా రైతులపై వైకాపాకు ఉన్నది కపటప్రేమ అని అర్థమౌతుందన్నారు. వ్యవసాయానికి 9గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని గొప్పలు చెప్పి, నేడు 7గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేయడం దారుణమన్నారు. అలాగే రైతులకు అందించాల్సిన ఇన్‌పుట్ సబ్సిడి కూడా అందించలేకపోవడం వైకాపా అసమర్థపాలనకు నిదర్శనమన్నారు. సిఎం జగన్‌వి కేవలం రైతులపై ఉన్నది కపటప్రేమ మాత్రమేనని, మరోసారి సిఎం అయ్యేందుకు రైతులను మభ్యపెట్టేందుకు సిద్ధమైయ్యారన్నారు. రాబోయే ఎన్నికలలో రైతులే వైకాపాకు తగినబుద్ధి చెబుతారన్నారు.

# బడుగు,బలహీన వర్గాలకు టిడిపిలోనే అగ్రతాంబూలం

**వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామన్న హామీ ఎక్కడా..?**

**రాష్ట్ర గొర్రెలు, మేకల పెంపకందారుల చైర్మన్ అధ్యక్షుడు వై.నాగేశ్వరరావుయాదవ్**



సమావేశంలో మాట్లాడుతున్న వై.నాగేశ్వరరావుయాదవ్

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** స్వర్గీయ నందమూరి తారకరామరావు బడుగులు, బలహీన వర్గాల వారు కూడా రాజకీయంగా ఎదగాలన్న ఒకేఒక్క ఆకాంక్షతోనే నాడు తెలుగుదేశం పార్టీని స్థాపించి, ఆనాడు ఎస్సి, ఎస్టీ, బీసి, మైనార్టీలకు అగ్రతాంబూలం ఇవ్వడం ఒక్క తెలుగుదేశం పార్టీకే దక్కిందని, నాటి నేటి వరకు ఏ ప్రభుత్వాలు కూడా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి తోడ్పాటు అందించిన పాపానపోలేదని, నేడు ఎన్‌టిఆర్ ఆశయసాధనలో భాగంగానే నారా చంద్రబాబునాయుడు కూడా ఎస్సి, ఎస్టీ, బీసి, మైనార్టీలకు అగ్రస్థానం కల్పించడం కూడా టిడిపికే ఘనత దక్కిందని రాష్ట్ర గొర్రెలు, మేకల పెంపకందారుల చైర్మన్ అధ్యక్షుడు వై.నాగేశ్వరరావుయాదవ్ అన్నారు. గురువారం స్థానికంగా టిడిపి నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం సామాజిక న్యాయంతోనే ప్రారంభం అయిందని, నాడు తెలుగుదేశం హయాంలో బీసిలైన యాదవులకు టిటిడి చైర్మన్ దక్కితే, నేడు వైకాపా పాలనలో రెడ్లకు చైర్మన్ పదవి దక్కడం చూస్తుంటే సిఎం జగన్‌కు ఇతర సామాజిక వర్గాలపై ఏమాత్రం కపటప్రేమ ఉందో అర్థమౌతుందన్నారు. అదేవిదంగా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామన్న హామీ ఎక్కడా అని ప్రశ్నించారు. నారా భువనేశ్వరి గారు చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టను తట్టుకోలేక మృతి చెందిన కుటుంబాలను పరామర్శించడానికి యాత్ర చేస్తుంటే మంత్రి రోజా మాత్రం నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణిలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. రాబోయే రోజులలో ప్రశ్నించే నాయకుడు లేకుండా చేసి, ఎన్నికలలో సిఎం జగన్ లబ్ది పొందాలనుకోవడం దారుణమన్నారు. రాబోయే ఎన్నికలలో వైకాపాకు ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా నాయకులు జెరూర్ జేమ్స్, సింగిల్ విండో మాజీ ఉపాధ్యక్షుడు నడిగడ్డ నాగేంద్ర, కొంగనపల్లి మధు, ప్రిన్సిపాల్ మధు, చల్లా అనుదీప్, ఆర్.మల్లికార్జున, పూజారిశివకిషోర్, బ్యాంక్‌శీను,షరాఫ్‌హర్ష, పోతుదొడ్డిచిన్నపుల్లారెడ్డి, కదిరప్ప, నారాయణ, కలచట్లరామచంద్రుడు,వెంకటరాముడు, ఆర్‌సి.మద్దిలేటి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య



## ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ కల్పన, డాక్టర్ సరిత



డాక్టర్ కల్పన, నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్షురాలు,



డాక్టర్ సరిత, నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం కార్యదర్శి

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఐఎంఏ నంద్యాల శాఖ మహిళా విభాగం సర్వసభ్య సమావేశంలో రానున్న రెండు సంవత్సరాలకు మహిళా విభాగం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఐఎంఏ నంద్యాల శాఖ మహిళా విభాగం అధ్యక్షురాలుగా డాక్టర్ కల్పన, గౌరవ అధ్యక్షురాలుగా డాక్టర్ నర్మదా, కార్యదర్శిగా డాక్టర్ సరిత, కోశాధికారిగా డాక్టర్ లలిత, ఉపాధ్యక్షులుగా డాక్టర్ ధనలక్ష్మి,డాక్టర్ శశికిరణ్ సంయుక్త కార్యదర్శులుగా డాక్టర్ నేట్ల శిల్పా, డాక్టర్ ప్రియదర్శిని, కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ షబ్నం, డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ హర్షిని, డాక్టర్ సాయి హరీష ,డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ సునీత, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ క్రాంతి ,డాక్టర్ కావ్య, డాక్టర్ జి అనుష ఎంపికయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ కల్పన, డాక్టర్ సరిత మాట్లాడుతూనంద్యాల మహిళా వైద్య విభాగం ద్వారా విస్తృత సేవా కార్యక్రమాలు, వైద్య ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహించబోతున్నామని తెలిపారు.నూతన కార్యవర్గాన్ని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ అభినందించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల మహిళా వైద్య విభాగం తమ సేవల ద్వారా రాష్ట్రంలో మంచి గుర్తింపు పొందారని, అదే మార్గంలో సేవా కార్యక్రమాల ద్వారా వైద్యులు ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు.

## నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే జగనన్న ధ్యేయం

**మిడుతూరు, మేజర్‌న్యూస్ :** మిడుతూరు మండల కేంద్రంలోని సచివాలయం-2లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జడ్పిటిసి యుగంధర్ రెడ్డి, ఎంపిపి మల్లు వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి యుగందర్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అందించడమే ధ్యేయంగా పల్లెల్లో వారివద్దకే సేవలు అందిస్తున్నారని ఈ వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ సర్వేలు నిర్వహిస్తున్నారు. వారికి వైద్య శిబిరం తేదీలు నిర్ణయిస్తూ ముందస్తుగానే వాలెంటీర్లు, ఆరోగ్య కార్యకర్తలతో ఇంటింటికి పంపి వైద్య పరీక్షలు చేసి వారి రోగాలను తెలుసుకొని ఆరోగ్యశ్రీ సురక్షలో వ్యాధులను నిర్ధారించి నిర్వహస్తున్నారని యుగంధర్ రెడ్డి తెలిపారు. ప్రజలకు చేరువ కావడానికి అనేక పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తాజాగా ఆరోగ్య సురక్ష పథకం చేపట్టారన్నారు. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ జీయన్ఎస్ రెడ్డి అధ్యక్షతన మరియు కడుమూరు పీహెచ్‌సీ వైద్యులు శివకుమార్‌గౌడ్, డాక్టర్ రాజు, కమ్యూనిటి హెల్త్ సెంటర్ హెల్త్ ఆఫీసర్ డి. రంగస్వామి 657 వైద్య పరీక్షలు నిర్వహించారని అందులో ఆర్థోఫెడిక్, డయాబెటిస్, ఆప్తమాలజీ, జనరల్ మెడిసిన్ సేవలను అందించారు. ఈ శిబిరానికి హాజర య్యే రోగులందరి వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేసి ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వారికి మరలా వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమా



కార్యక్రమానికి హాజరైన జడ్‌పిటిసి యుగంధర్ రెడ్డి

నికి ముఖ్య అతిధులుగా వైసీపీ మండల కన్వీనర్ పువ్వా లోకేశ్వర్‌రెడ్డి, పీరుసాహెబ్ పేట సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, మిడుతూరు సర్పంచ్ జయలక్ష్మమ్మ, సిడిపిఓ కోటేశ్వరమ్మ, హెల్త్ సూపర్ వైజర్లు, ఏయన్ఎంలు, ఐసీయస్ సూపర్ వైజర్లు, అంగన్‌వాడి టీచర్లు, అంగన్‌వాడి టీచర్లు, పంచాయితి కార్యదర్శులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల వైద్యసేవలకే సిఎం జగన్ ప్రాధాన్యత.. ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్‌:** పేద, మద్య తరగతి ప్రజలకు అందుబాటులోలేని కార్పోరేట్ స్థాయి వైద్యసేవలను నేడు వారి వద్దకే తీసుకొచ్చి, నిపుణులైన వైద్యులచే మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రజల వైద్య సేవలకే ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన్యత ఇస్తున్నారని ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిదిలోని కామగానికుంట్ల గ్రామంలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రాధమ్మ ఆధ్వర్యంలో ఎంపిడిఓ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఎర్రిస్వామి, మండల వైకాపా అధ్యక్షులు టి.రామచంద్రుడులు ముఖ్య అతిధులుగా హజరైయ్యారు. ఈ సందర్భంగా ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పేద, మద్యతరగతి ప్రజలకు గతంలో కార్పోరేట్ స్థాయి వైద్యం అందని ద్రాక్షలా ఉండేదని, నేడు రాష్ట్రంలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ద్వారా మెరుగైన వైద్యసేవలు, వైద్య పరీక్షలు ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందన్నారు. అదేవిధంగా డోన్ నియోజకవర్గ ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించడానికి త్వరలోనే మన ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ రెడ్డి ప్రత్యేక చొరవతో వందపడకల ఆసుపత్రిని ప్రారంభించడం జరుగుతుందన్నారు. కావున రాబోయే రోజులలో జరిగే ఎన్నికలలో మరోసారి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డిని సిఎంగా, మంత్రి బుగ్గనను మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం గ్రామ సర్పంచ్ సుంకులమ్మ, ఆవులదొడ్డి గ్రామ సర్పంచ్ మద్దిలేటి, ఎంపిపిటిసిలు, గ్రామ వైకాపా నాయకులు సోమాపురం వేమారెడ్డి, మండల వైకాపా యూత్ నాయకుడు దొరపల్లె చిరంజీవి, ఆయా గ్రామాల ప్రజలు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, వార్డు మెంబర్లు, వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు, అంగన్‌వాడి కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం జరిగేంతవరకు మా పోరాటం ఆగదు

**– టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి**

**కౌతాళం, మేజర్‌న్యూస్ :** రైతులకు సాగునీటి సక్రమంగా అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని, రైతులకు న్యాయం జరిగేంతవరకు మా పోరాటం ఆగదని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని కామవరం గ్రామం వద్ద ఉన్న ఎల్‌ఎల్‌సీ హెడ్ రెగ్యులేటర్ వద్ద వారు కాలువను పరిశీలించారు. అనంతరం రైతులతో కలిసి వంటవార్పు కార్యక్రమం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు మాయమాటలు చెప్పడం మాని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి భారీ ఎత్తున రైతులు చేరుకొని రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే వైసీపీ ప్రభుత్వం గానీ స్థానిక ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గానీ చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. రానున్న రోజుల్లో రైతులకు న్యాయం జరగకపోతే ఆందోళన ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్పగౌడ్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతిరాజు, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి కొట్రేష్‌గౌడ్, దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు సాయిబాబా, కోసిగి మండల కన్వీనర్ జ్ఞానేష్, కాశీ వివ్వనాథ్, బాపురం వెంకటరెడ్డి, రమేష్‌గౌడ్, మైనార్టీ నియోజకవర్గ అద్యక్షులు టిప్పుసుల్తాన్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజాబాబు, ఉమేష్‌గౌడ్, రంగస్వామి, నభిసాబ్, చిన్నబొంపల్లి నరసింహులు పాల్గొన్నారు.



## సేవ చేయడం ఓ అదృష్టం

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** మానవసేవే మాధవసేవ అని, సమాజ సేవ చేయడం ఓ అదృష్టమని స్ఫూర్తి సేవా సమితి సభ్యులు అన్నారు. గురువారం స్ఫూర్తి సేవా సంస్థ సభ్యుడు కొండపేట హుమాయున్ పుట్టినరోజును పురస్కరించుకొని సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రితోపాటు, వృద్ధాశ్రమాల్లో అన్నదానం చేసి ఆకలి తీర్చారు.



వృద్ధురాలికి చీరె అందిస్తున్న హుమయున్, మిత్ర బృందం, సంస్థ సభ్యులు

అనంతరం హోసన్న వృద్ధాశ్రమం, కాశిరెడ్డినాయన సేవాశ్రమం నందు గల వృద్ధులకు కొత్త బట్టలు పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు, పలువురు హుమాయున్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, హుమయున్ కుటుంబ సభ్యులు, మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు సుబ్బరాయుడు ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత



విరాళం అందజేస్తున్న భక్తులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధికి భక్తులు విరాళం అందజేశారు. గురువారం బనగానపల్లె మండలం రేవనూరు గ్రామానికి చెందిన మల్లు ఆదినారాయణ రెడ్డి లావణ్య దంపతులు, కుమారులు కార్తికేయ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డిలు సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు తమవంతు సహకారంగా రూ.84,500లు దేవస్థానం ప్రధాన అర్చకులు నారాయణస్వామికి అందజేశారు. ఈ సందర్భంగా దాతలచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. అనంతరం ఆలయ మర్యాదలతో వారికి స్వామివారి శేషవస్త్రం, లడ్డు ప్రసాదాలు అందజేసి పూలమాలలతో సత్కరించారు.

## గృహప్రవేశం వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆర్థర్

**పాములపాడు, మేజర్ న్యూస్ :** ఇస్కాల వైసీపీ నాయకుడు మాలిక్ భాష నూతనంగా గృహం నిర్మించుకున్నారు. నూతన గృహప్రవేశం కార్యక్రమంలో గురువారం నిర్వ హించారు. ఈకార్యక్రమానికి నందికొట్కూ రు శాసనసభ్యులు తోగురు ఆర్థర్ ముఖ్య అతిథిగా హాజరై గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై అశోక్ ,ఇస్కాల సర్పంచ్ మౌలాలి కోఆపే డ్ నెంబర్ ముర్తుజావలి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ రామసుబ్బయ్య, వెంపెంట సర్పంచ్ మాణిక్యమ్మ, బాలిశ్వర్ రెడ్డి, మురహరి రాజన్న, పలువురు ప, ప్రజా పతినిధులు, అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ గుర్తింపు కలిగిన పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలి

**–మార్గదర్శి పాఠశాల మూసివేత – కల్లూరు ఎంఈవో ఎం.శ్రీనివాసులు**



పాఠశాలను మూసివేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కల్లూరు మండల పరిధిలోని వీకర్‌సెక్షన్ కాలనీలోని మార్గదర్శి పాఠశాలను మూసివేసినట్లు మండల విద్యాధికారి ఎం. శ్రీనివాసులు తెలిపారు. గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి వి.రంగారెడ్డి ఆదేశాల మేరకు ఎంఈవో మార్గదర్శి పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల యాజమాన్యం నిబంధనలు పాటించడంలో నిర్లక్ష్యం వహించినట్లు గుర్తించామని ఎంఈవో తెలిపారు. గత 6నెలల క్రితమే నోటీసులు ఇచ్చిన కూడా రెన్యూవల్ చేయించలేదన్నారు. దీంతో పాఠశాలను మూసివేసినట్లు తెలిపారు. అందులోని విద్యార్థులను పక్కనే ఉన్న పాఠశాలలో చేర్పించామన్నారు. మండలంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లోనే చేఇర్పంచాలన్నారు.

## పేదలకు వరం జగనన్న సురక్ష

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ప్రతి పేదవాడి వద్దకే మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతోనే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టిన జగన్న సురక్ష కార్యక్రమం పేదలకు వరమని డాక్టర్ పవన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి పి. రాజశేఖర్, వైసిపి మండల అధ్యక్షులు రాజమోహన్ రెడ్డి, సర్పంచ్ మాణిక్యమ్మలు అన్నారు.గురువారం మండల పరిధిలోని కరివేన గ్రామంలో జగన్న సురక్ష కార్యక్రమాన్ని వైద్యులు పవన్ కుమార్, గోపాల్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి పి. రాజశేఖర్, వైసిపి మండల అధ్యక్షులు రాజమోహన్ రెడ్డిలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సరైన వైద్యం అందక, వైద్యం చేయించుకొనే స్థోమతలేక రోగాలతో ఇబ్బందులు పడుతున్న పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన వైద్యాన్ని ఉన్న ఊరిలోనే అందించాలనే జగన్ సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఎంతో మంది ముఖ్యమంత్రులు మారినా ఇలాంటి కార్యక్రమాలను చేపట్టలేదని, అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా జగన్ పాలన ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ సురేస్, వైసిపి నాయకులు కొండలరావు, వైసిపి గ్రామ నాయకులు ఎఎన్ఎంలు శారద, సాయమ్మ, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడును వెంటనే విడుదల చేయాలి



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న టీడీపీ నాయకులు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** అక్రమంగా అరెస్టు చేసిన టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును వెంటనే విడుదల చేయాలని టీడీపీ మండల ప్రచార కార్యదర్శి కోటపాడు ఎం.వి శివ రామిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం కొలిమిగుండ్ల మండల పరిధిలోని ఉమ్మా యపల్లె, తాండ కలిపి ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ బనగానపల్లె మాజీ శాసన సభ్యులు బీసీ జనార్ధన్ రెడ్డి పిలుపు మేరకు గ్రామంలో ప్రజా వేదిక నిర్వహించినట్లు తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు.ఆదినారాయణరెడ్డి, గోపాల్ రెడ్డి, నాగిరెడ్డి, రామ్ నాయక్, చిన్నోడు, శేఖర్ యాదవ , మహిళా కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలి

**– ముగిసిన సెపక్‌తక్రా శిక్షణ శిబిరం**



స్పోర్ట్స్ కిట్స్ అంజేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర క్రీడా పాలక సంస్థ ఆర్థిక సహకారం తో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో గత నెలరోజులుగా జరుగుతున్న సెపక్‌తక్రా శిక్షణ శిబిరం గురువారం తో ముగిసింది. గోవాలో ఈ నెల 30 వతేదీ నుంచి నవంబర్ 3వతేదీ వరకు జాతీయ క్రీడా పోటీల్లో క్రీడాకారులు రాష్ట్ర జట్టుకు ప్రాథినిధ్యం వహించడ ం జరుగుతోంది. ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడా పాలక సంస్థ అందించిన స్పోర్ట్స్‌కిట్లను రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు సీఈవో రమణ, ప్రధాన శిక్షకులు శ్రీనివాసులు అందజేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ గోవాలో జరిగే జాతీయ స్థాయిల పోటీల్లో మన రాష్ట్ర జట్లు బంగారు పతకాలను సాధించి ఆంధ్రప్రదేశ్‌కు మంచి పేరు తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శిక్షకుడు అమర్నాథ్, బి.శ్రీనివాసులు, రాష్ట్ర సెపక్‌తక్రా కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# వాల్మీకి నాయకుల ఆధ్వర్యంలో పాటల సిడి విడుదల



వాల్మీకి మహర్షి పాటల సిడిని విడుదల చేస్తున్న వాల్మీకి నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్:** ఈనెల 28వ తేదిన వాల్మీకి జయంతిని పురస్కరించుకొని వాల్మీకి మహర్షిపై రచించిన పాటల సిడిని వాల్మీకి నాయకుల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని వాల్మీకి విగ్రహం వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా వాల్మీకి నాయకులు వలసల రామకృష్ణ, న్యాయవాది శీలంభాస్కర్‌నాయుడు, మల్లెంపల్లె టి.రామచంద్రుడు, పోస్టు ప్రసాద్, చిన్నమద్ది, గోవిందు, హనుమప్ప, గాయకుడు రాంపల్లె శీనులు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి బోయ కులంలో జన్మించి, రామాయణాన్ని రచించిన గొప్ప మహర్షి అని కొనియాడారు. అలాంటి వ్యక్తిని ఈరోజు బోయ వాల్మీకులు స్మరించుకొని ఆయన అడుగుజాడలలో నడవాలని సూచించారు. వాల్మీకి గురించి పాటను అద్భుతంగా పాడారన్నారు. ఈనెల 28వ తేదిన వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి బోయ వాల్మీకి సోదరుడు తరలివచ్చి కలిసికట్టుగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సోదరులు ఆర్ట్ రమణ, పెద్దయ్యనాయుడు, ఆదినారాయణ, ఆర్మి రామయ్య, మహేంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గుడి నిర్మాణం కొరకు విరాళం



గుడి నిర్మాణం కొరకు విరాళం అందజేస్తున్న దృశ్యం

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడు బంగ్లా మండల కేంద్రంలో నూతనంగా నిర్మిం్చ తలపెట్టిన ముత్యాలమ్మ గుడికి వైసీపీ నాయకులు జంగాల పరిగ సుంకన్న ఇప్పేశేఖర్ మోతే రాముడు కప్పర శివ మహేష్ మోతే తిక్క స్వామి జగ్గయ్య నారాయణ మోతే భాస్కర్‌లు గుడి నిర్మాణం కొరకు లక్ష రూపాయలు విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా వైసీఈ నాయకుల సుంకన్న మాట్లాడుతూ గత 25 సంవత్సరాల క్రితం ముత్యాలమ్మ గుడికి జంగాలపేటలో 10 సెంట్ల స్థలం కేటాయించారు. కానీ ఇంతవరకు ఎలాంటి అభివృద్ధికి నోచుకోకపోవడంతో అక్కడ విష పురుగు లు పందులకు నివాసస్థలంగా మారింది. ముళ్ల కంపలు పెరిగతి శిథిలావస్థలో ఉంది ఇలా అమ్మ వారి గుడి కోసం ఏర్పాటు చేసిన స్థలంలో ఇలా ఉండడం జంగాల పేటకు గ్రామానికి మంచిది కాదని ఈరోజు జేసీబి సహాయంతో స్థలాన్ని శుభ్రంచేసి అమ్మవారి ఆలయ బేస్మెంట్ కోసం లక్ష రూపాయల విరాళం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ప్రజల సహకారంతో ముత్యా లమ్మ వారి ఆలయ నిర్మాణం చేస్తామని అన్నారు.

# ఎగువ ప్రాంతంలోనే కెసి నీటిని అడ్డుకోవడం దారుణం

**-ఆళ్లగడ్డ నియోజకవర్గ బిజెపి ఇంచార్జి భూమా కిషోర్ రెడ్డి**



మీడియా సమావేశంలో భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్ :** దిగువ ప్రాంత రైతులకు కెసి నీరు అందకుండ ఎగువ ప్రాంతంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే బంధువులు అడ్డుకోవడాన్ని ఆళ్లగడ్డ నియోజకవర్గ బిజెపి ఇంచార్జి భూమా కిషోర్‌రెడ్డి విమర్శించారు. ఆయన గురువారంఆళ్లగడ్డలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ దిగువ ప్రాంత రైతులను బెదిరిస్తూ ఎగువ ప్రాంతంలోని వారిపొలాలకు నీరు పారించుకొని తోటి రైతులను ఇబ్బంది పెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. పలువురు రైతులు తనకు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారన్నారు. కేసీ కాలువ ఎర్రగుడిదిన్నె 18, 19వబ్లాకుల వద్ద కిందకు నీరు వెళ్లకుండా నిరోధించి నేరుగా100 ఎకరాలకు పారించుకుంటున్నారన్నారు. ఇలా చేస్తే శాంతి నగరం,బత్తలూరు, ఎర్రగుంట్ల తదితర గ్రామాల రైతుల పరిస్థితి ఏమిటని ఆయన అడిగారు.సాగునీటి కొరకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు తమ పొలాలకు నీరు పారించుకునేందుకు తూములను తెరుస్తుండగా మూయిస్తున్నారన్నారు. వందల ఎకరాలు పొలం ఉందని ఇలా వ్యవహరిస్తే మిగిలినవారు రైతులు కాదాఅని ఆయన అడిగారు. రైతుల గురించి ఎమ్మెల్యేకు ఆలోచన లేదన్నారు. ఏపీ జన వనరుల శాఖ సలహాదారుడిగా ఉన్న గంగుల ప్రభాకర్ రెడ్డి రైతులను చైతన్యం చేయాల్సి ఉండగా పట్టించుకోలేదని విమర్శించారు. సాగు చేసిన పంటను దక్కించుకునేందుకు రైతులు తమ వంతు ప్రయత్నం చేస్తారన్నారు.మరో వారంలో సాగు చేసిన పంటలకు నీరు అందించాల్సి ఉండగా ఈ పరిస్థితి ఉంటే పంటలు ఎలా దక్కుతాయని ఆయన ప్రశ్నించారు. స్వర్గీయభూమా నాగిరెడ్డి ఎంపీగా, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రైతుల తరఫున పోరాడి వెలుగోడు నుంచి నీటిని సరఫరా చేయించి రైతుల ఇబ్బందులు తొలగించిన అంశాన్ని గుర్తు చేశారు. ఇబ్బందుల్లో ఉన్న రైతులను గురించి ఆలోచించే నాయకులు ప్రస్తుతం కనుచూపుమేరలో కనిపించలేదన్నారు. అనుభవం ఉన్న నాయకులు పత్రిక ప్రకటనలకే పరిమితమయ్యారన్నారు. సాగు నీటి కోసం పోరాటం చేస్తే రైతులే కాకుండా అన్ని వర్గాల వారు ముందుకు వచ్చి చేయూతనిస్తారన్నారు. రైతులకు నీరు అందించాలని ఆలోచన ఏ నాయకులకు లేదన్నారు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే సాగునీటి గురించి ఆలోచించకపోవడం దారుణమన్నారు. కండబలం ఉన్నవారు సత్తా చూపుతుండగా చిన్న రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అధికారులు స్పందించి సాగు నీటిని అందించి రైతుల సమస్యలను పరిష్కరించాలని భూమా కిషోర్ రెడ్డి కోరుతున్నారు. అధికార పార్టీ నాయకులు స్పందించకపోతే ఎవరు స్పందించాలని ప్రశ్నించారు. కెసికాలువకు నీరు విడుదల చేయకపోతే వెలుగోడు వద్ద ధర్నాకు సిద్ధమవుతామన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి రైతు సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని భూమా కిషోర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# జగనన్న సురక్షతో ప్రజలందరికీ ఆరోగ్యం



జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలందరికీ ఆరోగ్యం చేకూరుతోందని యాగంటి ఆలయ ఛైర్మెన్ తోట బుచ్చిరెడ్డి అన్నారు. గురువారంనాడు బనగానపల్లె మండల పరిధిలోని మీరాపురం గ్రామంలో ఎంపీడీవో శివరామయ్య టంగుటూరు మెడికల్ ఆఫీసర్ శివశంకరుడు డాక్టర్ సోహెల్ బాబు నల్లగట్ల వెంకటేశ్వర్లు తదితరులు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యాగంటి ఆలయ ఛైర్మెన్ తోట బుచ్చిరెడ్డి రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్షా కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని అనారోగ్యంతో బాధపడేవారిని ఇంటి దగ్గరే గుర్తించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు ఉచిత మందులను కూడా అందించడం జరుగుతుందని అన్నారు. డాక్టర్ శివ శంకరుడు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ, గళ్ల వంటి పరీక్షలను నిర్వహించడం జరిగిందని పరీక్షలతోపాటు వారికి ఉచితంగా మందులను అందించడం జరిగిందని తెలిపారు. మీరాపురంలో 1124 మంది వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు ఉచితంగా వైద్యం చేయించుకోవడం జరిగిందని వీరిలో సమస్య తీవ్రతను బట్టి మెరుగైన వైద్యం అవసరమైన వారిని గుర్తించి వారిని వైద్యశాలలకు రెఫర్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల రామ్మోహన్ రెడ్డి, బత్తుల మల్లేశ్వర రెడ్డి, టంగుటూరి పి.హెచ్.సి పరిధిలోని సిబ్బంది పంచాయితీ సెక్రెటరీ ప్రకాష్ , ఎం.ఎల్.హెచ.పిలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్రపోలూరులో గడప గడపకు మన ప్రభుత్వం



**గడివేముల, మేజర్‌న్యూస్ :** అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వారికి కూడా సంక్షేమ థకాలు వర్తింప చేయడమే లక్ష్యంగా గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. గడివేముల మండలంలోని కొత్రపోలూరు సచివాలయం రిధిలో గురువారం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అధికారులతో కలిసి గడప గడపపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ థకాల్లో వారికి చేరిన మొత్తాలను వివరిస్తూ సంక్షేమ బావుటా కరపత్రాలను అందజేశారు. ఆయన ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా సంక్షేమ పథకాలు ఏ మేరకు ప్రజలకు అందుతున్నాయో తెలుసుకునేందుకు స్థానిక సమస్యలను ప్రజల నుండి అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ఉయోగపడుతుందని తెలిపారు. ప్రతి సచివాలయానికి 20 లక్షల రూపాయల నిధులను కేటాయించడం జరిగిందని ఆ నిధుల ద్వారా ఆ ప్రాంతంలో అభివృద్ధి నులు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి ఆర్‌బి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపిపి నాగ మద్దమ్మ, ఎంపీడీఓ శివ మల్లేశ్వరప, వైసిఇ నాయకులు సుబ్బారెడ్డి, సర్పంచ్ మూలింటి మాలిక్‌బాష, నాగరాజు, సొసైటి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, పెసరవాయి ఎల్లారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అనిల్‌కుమార్ రెడ్డి, కరిమద్దెల పుల్లయ్య, గడివేముల సర్పంచ్ బాలచన్నీ, దుర్వేసి కృష్ణారెడ్డి, బండ పల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 8న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** నవంబర్ 8న జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్, జిల్లా కార్యదర్శి కారుమంచి పిలుపునిచ్చారు. గురువారం వారు మాట్లాడుతూ, కేంద్రంలో నరేంద్రమోడీ, రాష్ట్రంలో సీఎం జగన్ లు అధికారంలో రాకముందు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలో వచ్చాక నిరుద్యోగులను మోసం చేశారన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం కేజీనుండి పీజీ వరకు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, విద్యార్థి యువజన సంఘాలు తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌కు ప్రైవేట్ పాఠశాలల యజమానులు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు నజీర్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వినోద్, రమేష్, ఏఐవైఎఫ్ తాలుక అధ్యక్షులు పెద్దయ్య, నాయకులు ఉపేంద్ర, చిరంజీవి,పవన్,పాల్గొన్నారు.





పంటలను పరిశీలిస్తున్న టీడీపీ ఇంచార్జీ

## ఎండిపోయిన పంట పొలాలను టీడీపీ ఇంచార్జీ పరిశీలన

**పత్తికొండటౌన్, మేజర్‌న్యూస్ :** పత్తికొండ మండలపరిధిలోని జూటూరు గ్రామ పొలాల్లో ఎండిపోయిన వేరుశెగన, ఆముదం పంటలను టీడీపీ ఇంచార్జీ కె.ఈ శ్యాంబాబు పరిశీలించారు. గురువారం పొలాల్లో రైతుల కష్టనష్టాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సకాలంలో వర్షాలు రాకపోవడంతో ఎండిపోయి తీవ్ర నష్టాల ఊబిలో చిక్కుకున్నారన్నారు. టీడీపీ హయాంలో కరువు వచ్చినప్పుడు రైతులకు పెట్టుబడి పంటనష్టపరిహారం, ఇన్సూరెన్స్ ఇచ్చామన్నారు. రైతులు పొలంలో పెట్టినపెట్టుబడులకు సగం డబ్బులు ప్రభుత్వం ఇవ్వాలని, జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. టీడీపీ అధికారంలో వస్తే ప్రతి రైతును ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బత్తిన వెంకట్రాముడు, మనోహర్ చౌదరి, ఈశ్వరప్ప, మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జూటూరు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హందినకేరే సిద్దేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



హందినకేరే సిద్దేశ్వరస్వామికి విశేషంగా పూజలు చేసిన దృశ్యం

**హొళగుంద, మేజర్‌న్యూస్‌:** కర్ణాటక తుమకూరు జిల్లా హందినకేరే మఠం శ్రీ గురు సిద్దేశ్వరస్వామికి హొళగుందలో భక్తులు గురవారం విశేషంగా పూజలు చేశారు.స్వామి వారికి రుద్రాభిషేక పూజలు చేసి స్వామిని దర్శించుకున్నారు.అనంతరం గురువులు రుద్రరాధ్య శివచార్యుల ద్వారా భక్తులు ఆశీర్వాదం పోందారు.కార్యాక్రమంలో భక్తులు గడిగే బసవరాజు,గడిగే రుద్రగౌడ,మహిళ భక్తులు పాల్గొన్నారు.

## దేవరగట్టు భక్తులకు అల్పాహారం

**హొళగుంద, మేజర్‌న్యూస్‌:** దేవరగట్టు ఉత్సవాలకు వెళ్లి వస్తున్న భక్తులకు హొళగుంద గ్రామ ఉప సర్పంచ్ భర్త దోడ్డ బసప్ప సేవా దృక్పదంతో అల్పాహారం అందించారు.చిత్ర అన్నం చేసి భక్తులకు అందించారు. వేలాది మంది భక్తులు అల్పహారం భుజించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యాక్రమంలో వైసీపీ నాయకులు సోమిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



భక్తులకు అల్పాహారం అందిస్తున్న దృశ్యం

## ఉర్దూ బాషపై ముఖ్యమంత్రి సవతి తల్లి ప్రేమ

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** పాలకమండలి లేకుండా ఉర్దూ బాషపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని కాంగ్రేస్ పార్టీ ఏపి రాష్ట్ర పిసిసి ఆర్గనైజేషన్ సెక్రటరీ ఇందాదుల్లా ఖాన్, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అమానుల్లా విమర్శించారు.గురవారం వారు మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రెండవ లాంగ్వేజ్‌గా ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రేస్ పార్టీకే దక్కిందన్నారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత జగన్‌మోహన్‌రెడ్డి ఉర్దూ బాషను తుడిచి పెట్టారని ఆరోపించారు.వెంటనే జగన్‌మోహన్‌రెడ్డికి సోంత తల్లి ప్రేమ ఉంటే వెంటనే ఉర్దూ ఆకాడమీ ఛైర్మన్ పేరును ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.

## రాష్ట్ర భవిష్యత్తును సక్రమ మార్గంలో నడిపించడానికి ఐక్యంగా ఉద్యమించాలి



మాట్లాడుతున్న రామాంజనేయులు

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర భవిష్యత్తుకు సక్రమ మార్గంలో నడిపించడానికి ప్రజలందరూ ఐక్యంగా ఉధ్యమించాలని సీపీఎం మండల కార్యదర్శి హనుమంతు, మండల నాయకులు రంగస్వామిలు పేర్కొన్నారు. గురువారం శంకరబండ, తురువగల్లు, చిరుమాన్‌దొడ్డి, చిగిలి, బైలు పత్తికొండ, గార్లపెంట తదితర గ్రామాల్లో జీపుజాత నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామాంజనేయులు, కె.వినారాయణలు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయక ప్రజలపై అనేక రకాలుగా భారాలు మోయడం జరిగిందని, ప్రభుత్వ రంగ సంస్థలు ఆదాని, అంబానీలకు కారు చౌకగా అమ్మి వేశారన్నారు. గత 75 సంవత్సరాలుగా దేశాన్ని, రాష్ట్రాన్ని పాలిస్తున్న పాలకుల అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదన్నారు. కేవలం తమ స్వలాభాల కోసం రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నారేతప్ప అభివృద్ది చేసే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 30వ తేదిన ఆలూరులో జరిగే బహిరంగ సభకు సీపీఎం కేంద్ర సభ్యులు, మాజీ ఎమ్మెల్యే గఫూర్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రమాదేవిలు పాల్గొంటారన్నారు. ఆస్పరి మండలంలో ఉన్న రైతుల వ్యవసాయ కూలీలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు.

## అగ్రికల్చర్ వ్యవసాయంలో కీలక పాత్ర పోషించాలి : ఎమ్మెల్యే

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** అగ్రికల్చర్ వ్యవసాయంలో కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పేర్కొన్నారు. గురువారం గుంటూరులో ఆచార్య ఎన్టీరంగా అగ్రికల్చర్ 309వ బోర్డు మీటింగ్ అగ్రికల్చర్ యూనివర్శిటీ వైస్ చాన్సులర్ శారద జయలక్ష్మీదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ బోర్డు మీటింగ్‌లో కమిటీ మెంబర్ పత్తికొండ శాసనసభ్యురాలు శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోర్డు వైస్ ఛాన్సులర్ మాట్లాడుతూ, అగ్రికల్చర్ యూనివర్శిటీలో పొందుపరిచన పాలన పరమైన అంశాలు, అజెండా గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బూడిద రాజశేఖర్, అగ్రికల్చర్ స్పెషల్ కమీషనర్ హరికిరణ్, బద్వేల్, శాసనసభ్యులు డాక్టర్ దాసరి సుధా, ప్రిన్సిపాల్, సైంటిస్టు హెడ్ ఆఫ్ ది అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్ నెల్లూరు రిటైర్డు డాక్టర్ కోదండ రామిరెడ్డి, ప్రొఫెసర్ అండ్ డైరెక్టర్ స్కూలు ఆఫ్ అగ్రికల్చర్ మేనేజ్‌మెంట్ డాక్టర్ పి.వి. సత్యగోపాల్, అసోసియేట్ డీన్ బోర్డు మెంబర్ డాక్టర్ చైతన్యకుమారి, ప్రొఫెసర్ అండ్ బోర్డు మెంబర్ డిపార్టుమెంట్ ఆఫ్ సాయిల్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న బోర్డు సభ్యులు



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కమిషనర్

## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయండి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగర పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని నగర కమిషనర్ భార్గవతేజ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం నగరంలోని గుత్తి ఫ్లైఓవర్ వెండర్ జోన్ పనులు, ఐటీసీ వెండర్ జోన్ పనులు, స్మార్ట్ స్ట్రీట్ అభివృద్ధి పనులు, వాల్‌మార్ట్ ఏరియాలో జరుగుతున్న పనులతోపాటు వెంకటాద్రి పార్కు అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చిస్తుందని, అభివృద్ధి పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు సకాలంలో పనులను పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పనులను ప్రణాళిక ప్రకారం సకాలంలో పూర్తి చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఏఈ షాకీర్‌హుసేన్, డీఈ నరేష్, ఏఈ దినేష్, సిబ్బంది పాల్గొన్నారు.

### రైతుల సమస్యలపై
## నేడు రోడ్లు దిగ్బందన

**దేవనకొండ మేజర్ న్యూస్:** జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న కరువు, కరెంట్ సమస్యలపై నేడు శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘాల అధ్వర్యంలో రోడ్లు దిగ్బందన చేపడుతున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ సహాయ కార్యదర్శి సూరి తెలిపారు.గురువారం వారు విలేఖరులతో మాట్లాడతూ జిల్లాలో ఈ యేడాది వర్షాలు లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని కాబట్టి జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులకు ఎకరాకు 40 వేలు పరిహారం అందించాలని అలాగే రైతులకు వ్యవసాయానికి 9గంటలు విధ్యుత్ డిమాండ్లతో పాటు ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించి ఆదుకోవాలని నేడు ఉదయం దేవనకొండ టర్నింగ్ నందు బళ్లారి-కర్నూలు ప్రధాన రహదారిని దిగ్బందం చేసేందుకు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు కలిసి రావాలని పిలుపునిచ్చారు.రైతుల కొరకు చేపట్టే ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

## మహిళాభివృద్ధే తెదేపా లక్ష్యం



మహాశక్తి కార్యక్రమంలో మాట్లాడుతున్న కన్వీనర్ గంగాదేవి

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఉండే మహిళల అభివృద్ధే తెదేపా పార్టీ ప్రధాన లక్ష్యమని శ్రీశైల నియోజకవర్గ స్త్రీ శక్తి మహిళ కన్వీనర్ గంగాదేవి తెలిపారు. గురువారం మండలంలోని వెంగళరెడ్డి పేట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బుడ్డా వెంగళ రెడ్డి ఆదేశాలతో గ్రామ యువనాయకుడు వెంకటాపురం శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్త్రీ శక్తి, టిడిపి మానిఫెస్టోపై మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం కన్వీనర్ గంగాదేవి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి అభివృద్ధి తెదేపా పార్టీతోనే మొదలైందని సమాజంలో మహిళలకు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సముచిత స్థానం కల్పించారన్నారు. రాష్ట్రంలో మహిళలకు పురుషులతో సమానంగా ఎదిగేలా ఆర్థికంగా, రాజకీయంగా తెదేపా పార్టీ బలోపేతం చేసిందన్నారు. నేడు రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని సైకో ముఖ్యమంత్రి వల్ల ప్రజలు చితికిపోయారన్నారు. చంద్రబాబు ప్రకటించిన మినీ మానిఫెస్టో వల్ల మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులకు పూర్తిస్థాయిలో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. సైకా పాలన సాగనంపి సైకిల్ పాలన తెచ్చుకోవాలని నియోజకవర్గంలో బుడ్డాను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంచర్ల సురేష్‌రెడ్డి, తాటికొండ బుగ్గారాముడు, జాకీర్ చాంద్, సిద్దయ్య, వెంగళరెడ్డి పేట టిడిపి నాయకులు రామక్రిష్ణ, రామకృష్ణ, మాదవ్, ఈశ్వరయ్య, లక్ష్మిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, బాల మద్దిలేటి, శివయ్య, మహిళలు పాల్గొన్నారు.

### ప్రకృతి వ్యవసాయంతో
## అధిక దిగుబడులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడమే కాక ప్రకృతి సమతుల్యత సాధ్యమవుతుందని, ఆదిశగా రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గుచూపాలని డిపిఎం సురేష్, డిఆర్‌డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, ఎసి పుల్లయ్యలు అన్నారు. గురువారం పట్టణంలోని మండల సమాఖ్య కార్యాలయంలో వైఎస్సార్ క్రాంతి పథకం, సాధికార సంస్థ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిపిఎం సురేష్, డిఆర్‌డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, ఎసి పుల్లయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎలా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందాలో వివరించడం జరిగిందన్నారు. ప్రతి మండలంలో రైతు ఉత్పత్తి దారుల సంఘాలను ఏర్పాటు చేసి రైతులను సమన్వయ పరుస్తు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతులను సంఘాలుగా ఏర్పాటు చేయడం వల్ల ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించడం , ఎలా చేయాలో వివరించడం వీలవుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయం వల్ల నేల, నీటి కాలుష్యం ఏర్పడకుండా ప్రకృతి సమతుల్యంగా ఉంటుందన్నారు.అలాగే రైతులు తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడి పొందవచ్చని, దీని ద్వారా వచ్చిన ఆహార పదార్థాలు ఆరోగ్యదాయకమని అన్నారు.ప్రతి ఒక్క రైతు ప్రకృతి వ్యవసాయం చేసేలా అవగాహన కల్పించి భూమి నిస్సారం కాకుండా చూడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం ఉమామహే శ్వరమ్మ, అనురాధ, సిసి వెంకటరమణ, జ్యోతి, శివమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిపిఎం సురేష్, ఎసి పుల్లయ్య

వైసీపీ జిల్లా మహిళా విభాగ అధ్యక్షురాలు

# బాధితుల పరామర్శ

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** దేవరగట్టు బన్ని ఉత్సవంలో ప్రమాదవశాత్తు చెట్టు కొమ్మ విరిగి మాల గణేష్ బాధిత కుటుంబాన్ని వైసీపీ జిల్లా మహిళా విభాగ అధ్యక్షురాలు కప్పట్రాళ్ల బొజ్జమ్మ పరామర్శించారు. గురువారం మాల గణేష్ మృతదేహానికి జిల్లా వైసీపీ మహిళా విభాగ అధ్యక్షురాలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకుంటుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఆమె వెంట మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది, సోమప్ప, వీరేష్, భరత్,



మృతదేహానికి నివాళులర్పిస్తున్న కప్పట్రాళ్ల బొజ్జమ్మ

నాగేంద్ర, హోళగుంద మల్లికార్జున, నేమకల్లు రమేష్, కమ్మరచేడు ప్రతాప్‌లు ఉన్నారు.

8న జరిగే విద్యాసంస్థల బంద్‌ను

## జయప్రదం చేయండి



మాట్లాడుతున్న శరత్‌కుమార్

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని, కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 8న చేపట్టిన విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శరత్‌కుమార్, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బీసన్నలు పిలుపునిచ్చారు. గురువారం ఓర్వకల్లులో ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఏఐవైఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేసేందుకు పూనుకుంటుందన్నారు. దానిని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమన్నారు. బంద్‌కు అన్ని విద్యాసంస్థలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆయా సంఘాల నాయకులు జయక్రిష్ణ,గోవర్ధన్, పురుషోత్తం, బాబయ్య, సురేంద్ర పాల్గొన్నారు.

ఆర్టీసీలో పార్శల్ డోర్ డెలివరీ

## ప్రచార మాసోత్సవాలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా ఏపీఎస్ఆర్టీసీ పరిధిలోని అన్ని డిపోలలో ఈనెల 26వ తేదీ నుంచి నవంబర్ 25వ తేదీ వరకు పార్శల్ డోర్ డెలివరీ మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ గంగాధర్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈమాసోత్సవాలలో భాగంగాఆర్టీసీ కార్గోలో డోర్ డెలివరీ సౌకర్యం ఉందని ప్రచారం చేయడం జరిగిందన్నారు. పార్శల్ డోర్ డెలివరీ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో, పట్టణాల్లో 84 పట్టణాలు 10కి.మీ పరిధిలో 50కేసీల వరకు ఈ డోర్ డెలివరీ సౌకర్యం ఉంటుందన్నారు. సరుకు రవాణాలో మరో ముందడుగు... ఇంటి వద్దకే సరుకు రవాణా అనే నినాదంతో రాష్ట్రంలో ఎక్కడి నుండి ఎక్కడికైనా ప్రతి మాసం 5లక్షల పార్శిళ్ళను 24గంటల్లో రవాణా చేస్తున్నట్లు చెప్పారు. అతి తక్కువ డోర్ డెలివరీ చార్జీలతో వేగంగా పార్శిళ్ళను ఇంటి వద్దకు చేరవేయడానికి సంస్థ చర్యలు చేపట్టిందన్నారు. ఇందుకు బస్సు కండక్టర్లు, డ్రైవర్లు కూడా ప్రయాణీకులను ప్రోత్సహించేందుకు కృషి చేయాలన్నారు. ఈసౌకర్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# దేవరగట్టు కర్రల సమరంలో తీవ్రంగా గాయపడ్డ నాగరాజు

### 24 గంటలు కోమాలో ఉన్న నాగరాజు...

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** ఆలూరు మండలం మరకట్టు గ్రామానికి చెందిన చాకలి మల్లికార్జున, సుజాతమ్మల పెద్ద కుమారుడు చాకలి నాగరాజు దేవరగట్టుకు వెళ్లి కర్రల సమరంలో పాల్గొన్నాడు. బన్ని ఉత్సవంలో తలకు రెండు చోట్ల బలమైన దెబ్బలు తగలడంతో ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వైద్యులు ప్రథమచికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం కర్నూల్‌కు పంపారు. అక్కడ ప్రైవేటు ఆసుపత్రిలో 24 గంటల పాటు కోమా లోకి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తరువాత మాట్లాడడం మొదలు పెట్టాడని మా కుమారుడిని ఆదుకోవాలని వైద్యులు స్కానింగ్ చేసిన తర్వాత అన్ని విషయాలు చెబుతామని తెలిపారు. తలకు 12 కుట్లు పడ్డాయని రెండేళ్ల క్రితం పెళ్లి చేశామని దేవరగట్టు కు స్వామి దర్శనానికి వెళ్లి ప్రాణప్రాయ స్థితిలో వచ్చారని ఆవేదన చెందారు.ప్రభుత్వం ఆదుకోవాలని మెరుగైన వైద్యం అందించాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్, ఎస్పీ లు మా అబ్బాయికి చికిత్స ఉచితంగా అందించాలని వారు కోరారు.



చికిత్స పొందుతున్న నాగరాజు



దేవరగట్టులో తీవ్రంగా గాయపడ్డ చాకలి నాగరాజు (ఫైల్ ఫొటో)

## అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయండి

### కమిషనర్ శ్రీ భార్గవ్ తేజ



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** నగర పాలక కమీషనర్ ఎ.భార్గవ్ తేజ గురువారం ఇంజినీరింగ్ విభాగ అధికారులతో నగరంలో జరుగుతున్న స్మార్ట్ స్ట్రీట్ అభివృద్ధి పనులు, వాల్ మార్ట్ ఏరియా,గుత్తి ఫ్లైఓవర్ వెండర్ జోన్ పనులు, ఐ.టి.సి వెండర్ జోన్ పనులు,వెంకటాద్రి నగర్ పార్క్ అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించిన కమిషనర్ , పనులను ప్రణాళిక ప్రకారం సకాలంలో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 29 వార్డు కార్పొరేటర్ సంఘాల సుదర్శన్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షాకీర్ హుస్సేన్ గారు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయమాన్యాన్ని కాపాడండి

– హిందూ ఆలయ ధర్మ పరిరక్షణ సమితి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు జిల్లా కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయ మాన్యం ఆలయ పూజారుల చేతిలో అన్యాక్రాంతమవుతుందని, దానిని రక్షించాలని హిందూ ఆలయ ధర్మ పరిరక్షణ వ్యవస్థాపక అధ్యక్షుడు దండు విద్యాసాగర్ కోరారు. ఈ మేరకు గురువారం ఎండోమెంట్ అధికారి రామాంజనేయులును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ స్వామి వారి ఆలయానికి 42.47ఎకరాల భూమి ఉండేదని, అయితే అర్చకులు గతంలో స్వలాభం కోసం పదెకరాలు అమ్ముకున్నారని ఆరోపించారు. ఇప్పుడు ఆ కేసు కోర్టులో నడుస్తుందన్నారు. అర్చకులు ఇప్పుడు మరికొంత భూమిని విక్రయించడానికి చూస్తున్నారని, దీనిని అ డ్డుకోవాలని ఆయన కోరారు.

## ప్రచార భేరిని విజయవంతం చేయండి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ప్రచార భేరి కార్యక్రమాన్ని విజయవంతం ఏయాలని సీపీఎం మండల కార్యదర్శి నాగన్న పిలుపునిచ్చారు. గురువారం నన్నూరు గ్రామంఓల ప్రచార భేరి కరపత్రాలన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగన్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా మూడు ప్రాంతాల నుంచి బస్సు జాతులునిర్వహిస్తున్నామన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ప్రజలపై పెనుభారం మోపుతుందన్నారు. వీటిని వ్యతిరేకిస్తూ చేపట్టిన ప్రచారభేరిని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధుసూధన్, నాగన్న, మాసూంబాష, మహేష్, వెంకటేశ్వర్లు, చిన్నమద్దయ్య పాల్గొన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

## నేటి నుంచి కార్గో మాసోత్సవాలు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా విభాగంలో నేటి నుంచి వచ్చే నెల 25వతేదీ వరకు కార్గో మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కర్నూలు డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ వెంకటరమణ తెలిపారు. గురువారం ఆయన కర్నూలు–1డిపోలో గేట్ మీటింగ్ నిర్వహించి డోర్ డెలివరీపై సిబ్బందికి అవగాహన కల్పించారు. వేగవంతమైన డోర్ డెలివరీలు చేసి, ప్రజలు ఆర్టీసీ కార్గో సేవలను విరివిగా ఉపయోగించుకునేలా చూడానలి సూచించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు–1 డిపో మేనేజర్ సుధారాణి, అసిస్టెంట్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజమే

# ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** ఆరోగ్యవంతమైన సమాజమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కొంతలపాడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతోనే గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి వాఇర ఆరోగ్య సమస్యలు తెలుసుకొని వైద్యపరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివనాగప్రసాద్, జడ్పీటీసీ రంగనాథ్‌గౌడ్, ఎంపీపీ తిప్పన్న, ఎంఈవో–2 ఓంకార్‌యాదవ్, డాక్టర్ హరినాథ్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ మధు, కేశన్న, జేసీసీ కన్వీనర్ లోటరీబాష, వైసీపీ నాయకులు మద్దయ్య, పంచాయతీ సెక్రటరీలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

**ఆర్‌బీకే, పాలశీతల కేంద్రాలు ప్రారంభం:**

మండలంలోని కొమరోలు గ్రామంలో కొత్తగా నిర్మించిన ఆర్‌బీకే, పాలశీతలీకరణ కేంద్రాలను గురువారం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జేడీ రామచంద్రయ్య, ఏడీ డాక్టర్ పార్థరసాధి, హుసేనాపురం వైద్యాధికారిణి పద్మలత, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి, ఎంపీడీవో శివనాగప్రసాద్, వ్యవసాయాధికారి సుధాకర్, పంచాయతీరాజ్ ఏఈ రామసుబ్బారెడ్డి, జడ్పీటీసీ రంగనాథ్‌గౌడ్, ఎంపీపీ తిప్పన్న, సర్పంచ్ రామచంద్రుడు, మాజీ సర్పంచ్ నాగశేషులు, నాగతిరుపాలు, భగవంతరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

# సాగునీటి విషయంలో అధికారులు స్పందించాలి

**ఎమ్మెల్యే ,రాష్ట్ర నీటిపారుదల శాఖ సలహాదారులు ఏం చేస్తున్నారు..?**
**పథకాలిస్తే చాలా.. అభివృద్ధి వద్దా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన భూమా అఖిలప్రియ**

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రైతాంగం సాగునూరు లేక ఇబ్బందులు పడుతూ ఉంటే ప్రభుత్వం ఏం చేస్తోందని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ విమర్శించారు. గురువారం ఆమె తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు వైసీపీ నాయకులు రైతు రాజ్యం తెస్తామని రాజన్న రాజ్యం తెస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక రైతులను విస్మరించారని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఎద్దేవా చేశారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చంద్రబాబు వైయస్సార్ కిరణ్ కుమార్ రెడ్డిలు రైతు సమస్యలపై ముఖ్యమైన సమావేశాలు ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకునేవారు అన్నారు. వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా వచ్చాక రైతుల ఆత్మహత్యలు చేసుకుంటున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ తీరు చూస్తుంటే తెలంగాణకు మేలు చేసే విధంగా ప్రవర్తిస్తున్నట్లు అర్థమవుతుందన్నారు. మనకు రావాల్సిన ఆస్తులు మనకు రావాల్సిన నీళ్లు పక్క రాష్ట్రం వాళ్లు తీసుకున్న వైసీపీ ప్రభుత్వం చోద్యం చూస్తున్నది అన్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం తెలంగాణ ప్రభుత్వం ఉన్న రిజర్వాయర్ లోని నీళ్లనుఖాళీ చేసిన మనవారు నోరు కూడ మెదపకపోవడం బాధాకరమన్నారు.రాజధాని కాదు ముందు రాయలసీమకు నీళ్లు ఇవ్వాలని భూమా అఖిలప్రియ డిమాండ్ చేశారు. మనకు రావాల్సిన నీళ్ల విషయంలో మన ప్రాంత వైసిపి ఎమ్మెల్యేలు మంత్రులు మాట్లాడకపోవడం విచారకరమన్నారు. ఐఏబి సమావేశంలో ఆరుతడి పంటలు వేసుకోవాలని చెప్పిన అధికారులు ఆరుతడిపంటలకు సాగునీరు ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు. కేసీకేనాల్ ,తెలుగు గంగ క్రింద



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

సాగునీరు రాక రైతులు ఆందోళన చెందుతుంటే మన ఎమ్మెల్యే ,రాష్ట్ర ప్రభుత్వ సాగునీటి సలహాదారులు ఏమి చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సీలు కలెక్టర్‌తో మాట్లాడి ఐదు రోజుల్లోగా నీళ్లు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ముఖ్యంగా మీరు కేసీ కెనాల్ వెంట తిరిగి రైతుల పరిస్థితులను గమనించాలని ఆమె కోరారు. మీరు తిరగక ,నీళ్లు ఇవ్వకపోతే మాత్రం రైతులు మిమ్మలను క్షమించరన్నారు. రైతులకు ఇవ్వాల్సిన తొమ్మిది గంటలకు కరెంటును ఐదు గంటలకే ప్రభుత్వం పరిమితి చేసిందని ఆమె విమర్శించారు. ప్రజలకు పథకాలు ఇస్తే చాలా అభివృద్ధి వద్దా అని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నాలుగు ఇండ్లకు తాళాలు ఇచ్చి బిల్డప్ చేయడం కాదు అని అఖిలప్రియ వైసీపీని విమర్శించారు. సాగునీటి విషయంలో వెంటనే స్పందించకపోతే రైతులే మీకు బుద్ధి చెబుతారని అఖిలప్రియ అన్నారు కౌన్సిలర్ హుస్సేన్ భాష, చింతకుంట టిడిపి నాయకులు మాజీ సాగునీటి సంఘం అధ్యక్షులు సిద్ధం రెడ్డి జాఫర్ రెడ్డి,చింతకుంట రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

# పోలీసు ఆయుధాల ప్రదర్శనను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**– ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన**


ఆయుధాలను వీక్షిస్తున్న చిన్నారులు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ప్రతి ఏటా అమరవీరుల పోలీసులను స్మరించుకుంటూ నిర్వహించే ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ప్రారంభించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో జిల్లా పోలీసులు వినియోగించే ఆయుధాలు, కమ్యూనికేషన్, ఫింగర్ ప్రింట్ పరికరాలు, ఫాల్కన్‌వాహనంను ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా ప్రదర్శనలో ఉంచారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ అన్నారు. పోలీసు శాఖలో చేరే విధంగా ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో, యువతలో ఉత్సాహాన్ని కల్పిస్తున్నామన్నారు. ఎలాంటి సందర్భంలో ఏ ఆయుధాన్ని వినియోగిస్తారు, వాటి పనితీరు గురించి అవగాహన కల్పించారు. సిస్టర్ స్టానిస్లాస్ మెమోరియల్ స్కూల్, కేవీఆర్ కళాశాల, మాంటిస్సోరి స్కూల్, సెయింట్ జోసెఫ్ స్కూల్, రవీంద్ర విద్యానికేతన్, లిటిల్ కాలర్స్ స్కూల్, ఐడియల్ స్కూల్, అథీనా స్కూల్, శ్రీలక్ష్మి పాఠశాలల విద్యార్థులు ఆయుధాల ప్రదర్శనను వీక్షించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ శ్రీనివాసరెడ్డి, ఆర్ఐలు రమణ, పోతురాజు, ఆర్ఎస్ఐలు, కమ్యూనికేషన్, ఫింగర్‌ప్రింట్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

## పికలదాక మద్యం సేవించడం వల్లనే

# దేవరగట్టులో భక్తులకు గాయాలు

**★ రక్తం చిందింది..హింస జరిగింది..హానీ చోటు చేసుకుంది..**

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** దేవరగట్టులో ఈ నెల 24వ తేది అర్ధరాత్రి జరిగిన విజయదశమి బన్నీ కర్రల సమరంలో పికలదాక మద్యం సేవించడం వల్లానే దేవరగట్టులో ఎక్కువ శాతం భక్తులకు గాయాలు అయ్యాయని విమర్శలు వినబడుతున్నాయి.దేవరగట్టు ఉత్సవాలు జరగక ముందే పోలీసు అధికారులు ముందస్తుగా స్థావారలపై దాడులు నిర్వహించినా..సారా విక్రయేతురులపై కేసులు బనాయించినా..ఉత్సవం రోజునా మాత్రం కర్ణాటక మద్యంతో పాటు నాటు సారా ఘాటెక్కింది. దేవరగట్టు వచ్చే కాలినడకన దారిలల్లో సారాను విక్రయించే వారు రాత్రి వేళలో మళ్ళ పోదాలలో,పంట పోలాలలో కూర్చొని సెల్ ఫోన్‌కు టార్చ్ లైట్లు వేసి మందుబాబులకు సిగ్నల్ ఇచ్చారు.అలా మద్యాన్ని పికలదాక సేవించి రింగుల చుట్టిన కట్టెలు, కొండ కట్టెలు,అగ్గి కాగడాలతో వచ్చి ఉత్సవంలో వీరంగం సృష్టించారు.భక్తుల తలలపై కర్రలు నాట్యాలు ఆడాయి..అగ్గికాగడాలు గాలిలోకి ఎగిసాయి.మందుబాబుల కారణంగా పదుల సంఖ్యలో భక్తులకు గాయాలు పాలైయ్యారు.తలలు పుచ్చకాయలు లాగ పగిలాయి,ఒళ్ళు కాలిపోయాయి.ఉత్సవంలో పురుషులే కాకుండా మహిళలు కూడా గాయపడ్డారు.జన్నీ జైత్రయాత్రలో రక్తం చిందింది..హింస జరిగింది..హానీ చోటు చేసుకుంది.రుద్రునికి రక్తాభిషేకం జరిగింది.ఆదేవిధంగా ఉత్సవంలో ముగ్గురు బలైయ్యారు. సింహాసన కట్ట వద్ద ఉన్న రావి చెట్టు విరగి పడడంతో ఆస్పరికి చెందిన మాల గణేశ్,కర్ణాటక బళ్ళారికి చెందిన ప్రకాశ్,తోక్కిస లాటలో మొలగవల్లి కొట్టాల్‌కు చెందిన రామాంజినేయులు మృతి చెందడంతో దేవరగట్టులో విషాదం చోటు చేసుకుంది.దేవరగట్టు ఉత్సవంలో హింస చోటు చేసుకోవడంతో 2006వ సంవత్సరం మానవ హక్కుల చల్లప్ప కమీషన్ అధికారులను వివరణ కోరిన విషయం విధితమే.ఈ సారీ కూడా అధికారుల కళ్ళు ఎదురుగానే హింస జరిగింది.ఉత్సవాలకు కర్రలను తీసుకు రావద్దు.. ఆచారం, సాంప్రదాయాన్ని గౌరవిస్తాం ఏ దేవుడు హింసను ప్రోత్సహించడని ఉత్సవాలకు పూలతో రండి భక్తిభావంతో ప్రశాంతంగా పండుగను జరుపుకుందాం అని జిల్లా అధికారులు చెప్పినా భక్తులు ససేమిరా అంటు ఎప్పటి లాగే కర్రలతో ఉత్సవంలో పాల్గొనడం సర్వసాధారణమైయింది.అధికారుల వ్యూహం ఏమాత్రం దేవరగట్టు లో ఫలించలేదని చెప్పక తప్పదు.జిల్లా ఎస్పీతో పాటు 1200 మంది పోలీసు బలగాలు ప్రేక్షక పాత్రను వహించక తప్పలేదు.

**వైద్యా శిబిరం వద్ద పోలీసులు ఓవర్ యాక్షన్:**

దేవరగట్టు బన్నీ కర్రల సమరంలో గాయపడిన వారికి ప్రత్యేక వైద్యా శిబిరం ఏర్పాటు చేశారు.గాయ పడిన భక్తులను పోటోలు,విడియాలు తీసుకునేందుకు వెళ్ళిన ఫ్రింట్,ఎలక్ట్రానిక్ మిడియాల విలేకరులను పోలీసులు అడ్డుకుని ఓవర్ యాక్షన్ చేశారు.స్థానిక పోలీసులు కాకుండా బందోబస్తు నిమిత్తం వచ్చిన పోలీసులు శిబిరం వద్ద బందోబస్తును నిర్వహిస్తు విలేఖరులను లోపలికి వెళ్ళ కుండా వాకిలి వేసి మీకు పరిమిషన్ లేదని చెప్పారు.విలేఖరులు అని ఐడి కార్డులు చూపించినా అనుమతించలేదు.పోలీసులకు విలేఖరుల మధ్య వాగ్వాదం జరిగింది.లొపలికి వెళ్ళినా వారిని పోటోలు తియకుండా సెల్ ఫోన్లు లాక్కునే ప్రయత్నం చేశారు.బలవంతంగా బయటకు పంపించారు. పోలీసుల,విలేఖరుల మధ్య సన్నిహిత భావం ఇదేనా అని విలేఖరులు వ్యాఖ్యానించారు.

## నేడు కల్లూరు మండలంలో జగనన్నకు చెబుదాం- స్పందన

**కర్నూలు,మేజర్‌న్యూస్‌ప్రతినిధి :**


మాట్లాడుతున్న కలెక్టర్ జి.సృజన

కల్లూరు మండల కేంద్రంలో శుక్రవారం జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.సృజన గురువారం తెలిపారు. కల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10గంటల నుంచి జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## మళ్లీవేముల రాస్తా పొలాలకు నష్టం జరగకుండా చూడాలి



రోడ్డు నమోనా చిత్రం

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని మల్లెవేముల రోడ్డు వైపు ప్రొద్దుటూరు నుండి చాగలమర్రి వరకు జాతీయ రహదారుల శాఖ పాత రోడ్డును విస్తరించి కొత్త రోడ్డు నిర్మాణాన్ని చేపడుతుంది. తమ పొలాలకు నష్టం జరగకుండా చూడాలని బాధిత రైతులు అన్నపురెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డిలు కోరారు. ఈ కొత్త రోడ్డు నిర్మాణానికి కావలసిన స్థలాన్ని పాత రోడ్డుకు ఇరువైపుల వ్యవసాయ భూములలో సేకరిస్తూంది. అయితే చాగలమర్రిలోని కస్తూరిబా గాంధీ విద్యాలయం సమీపంలో మాత్రం రోడ్డుకు ఒక ప్రక్కన మాత్రమే 252, 252–3 సర్వే నెంబర్ల వైపు వంకరగా తమ పోలంలోనే ఎక్కువ భూమిని ఎన్హెచ్ అధికారులు సేకరించటానికి కొలతలు నిర్వహించి గుర్తులు ఏర్పాటు చేశారని భాదిత రైతులు కె.రామక్రిష్ణారెడ్డి, అన్నపురెడ్డి జగదీ శ్వరరెడ్డిలు ఆరోపిస్తున్నారు. దీంతో మా విలువై న భూమిని ఎక్కువగా రోడ్డు విస్తరణలో కోల్పోవడం వలన మేము భారీగా నష్ట పోవలసి వస్తుందని, సెప్టెంబరు 19వ తేదిన నంద్యాల ఆర్డీఓకు వినతి పత్రాన్ని అందించినా ఫలితం లేదని భాదిత రైతులు వాపోతున్నారు. దీంతో ఈ రోడ్డు విస్తరణలో కె.రామక్రి ష్ణారెడ్డి అనే నేను ఒక్కడినే దాదాపు కోటి రూపాయలు నష్టపోవలసి వస్తుందని, అంతేకాకుండా ఇతర రైతులకు కూడా ఎక్కువగా నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి రోడ్డు విస్తరణకు భూముల సర్వేలో పాత రోడ్డుకు ఇరువైపుల భూ సర్వే నిర్వహించి మా భూములు ఎక్కువగా నష్టపోకుండా చూడాలని భాదిత రైతు కె.రామక్రిష్ణా రెడ్డి, ఎ.జగదీశ్వరరెడ్డిలు ప్రభుత్వాన్ని కోరారు.

## విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించాలి


ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** అన్ని యాజమాన్య పాఠశాలల్లో 3వ తరగతి, 6వ తరగతి, 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలపై తగు రీతిలో అవగాహన కల్పించి సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్ట మనజీర్ జిలాని సామూన్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని ఎస్పీజీ సెయింట్ జోసెఫ్ పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులతో పరీక్షల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ ఎంపిక సర్వేకు ఎంపికైన పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని పిల్లలను తగురీతిలో సన్నద్ధం చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ప్రాక్టీస్ పేపర్స్‌ను ఈవారం రోజులు విద్యార్థులతో తప్పనిసరిగా ప్రాక్టిస్ చేయించాలని సూచించారు. మండల స్థాయిలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని విద్యాశాఖా అధికారులను ఆదేశించారు ఈసర్వేను ఎంపికైన ప్రతి పాఠశాల ప్రతిష్టాత్మకంగా తీసుకుని పిల్లలను తగు రీతిలో సన్నద్ధం చేయాలని తెలిపారు. విద్యార్థుల ప్రాక్టీస్‌పై విద్యాశాఖాధికారులు పాఠశాలలను పరిశీలిస్తారని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు తమ విద్యార్థులను ప్రతిరోజు కూర్చొబెట్టి పిల్లలకు ప్రాక్టీస్ పేపర్ ఇచ్చి టీచర్ గైడ్‌గా ఉంటూ వారితో స్వయంగా ప్రాక్టీస్ చేయించాలన్నారు. ప్రతి రోజూ ప్రాక్టీస్ ఫోటోలను అధికారిక వాట్సప్ గ్రూప్‌లో షేర్ చేయాలని ఆదేశించారు. అలసత్వం వహిస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

**నేడు దొర్నిపాడులో స్పందన :** వారంలో ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం...స్పందన కార్యక్రమంలో భాగంగా ఈనెల 27వ తేదీ దొర్నిపాడు మండల కేంద్రం గ్రామ సచివాలయ ఆవరణలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం...స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దొర్నిపాడు మండల కేంద్రం గ్రామ సచివాలయ ఆవరణలో ఉదయం 10గంటలకు మండల స్థాయి జగనన్నకు చెబుదాం..స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తామన్నారు.

## రైతులు తమ పంటల వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో తెలుసుకోండి

**జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు**

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** రైతు భరోసా కేంద్రాలలో ఖరీఫ్–2023 పంట వివరాలను సోషియల్ ఆడిట్ కొరకు ప్రదర్శించడం జరిగిందని, రైతులు గమనించి తమ పంట వివరములు సరిగా ఉన్నాయో లేదో తెలుసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు అన్నారు. మండలంలోని పేరాయి పల్లె, జి. జంబులదిన్నె గ్రామాలలో జొన్న, మినుము పంటలను పరిశీలించి పంటల స్థితిగతులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని గ్రామాలలో సోషల్ ఆడిట్ జరిపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఏడిఏ చెన్నయ్య, ఏవో కిషోర్ కుమార్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి హుస్సేన్ బాషా, విఏఏలు షాహిన్ ,హరినాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు.